# అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం

## లక్షలాది విద్యార్థులచే ప్రతిజ్ఞ

**లోక్‌సత్తా ఉద్యమ వార్తలు**

కరీంనగర్ జిల్లా

6-12-2005 న కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లాలోని అన్ని కళాశాలల ఎన్.యస్.యస్. వాలంటీర్ల శిక్షణా శిబిరంలో అవినీతి నిర్మూలనపై చర్చా కార్యక్రమాన్ని, అవగాహన, చైతన్య కార్యక్రమాన్ని ఏర్పాటుచేయటం జరిగింది. ఇందులో లోక్‌సత్తా జిల్లా కార్యదర్శి టి. రాజమౌళి, సలహాదారు ప్రకాశ్‌హోల్లా, ఎన్.యస్‌యస్. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ మురళి, లెక్చరర్లు ఆర్. చంద్ర ప్రభాకర్, వి. జగదీశ్వర్, టి. రాజమణి తదితరులు పాల్గొన్నారు.

తేది : 7-12-2005 న అవినీతి నిర్మూలనపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా పౌరసేవ పత్రాలను అన్ని శాఖల్లో అమలు పర్చాలని సమాచార హక్కు చట్టాన్ని సరిగా అమలుచేయాలని, అవినీతిని నిర్మూలించటానికి ప్రతి కార్యాలయం ముందు ప్ర.ఉ. ప్రకారం ఎ.సి.బి. విజిలెన్స్, ఆయాశాఖల ఉన్నతాధికారి ఫోన్ నం.లు చిరునామాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు.

8-12-2005 న జిల్లా ఉన్నతాధికారులైన జిల్లా కలెక్టర్ ఎస్.పి. లచే "అంతా లంచానికి ప్రతిజ్ఞ చేయండి" కరపత్రాన్ని విడుదల చేయించటం జరిగినది. ప్రతి పాఠశాలలో ప్రార్థనతోపాటు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

9-12-2005 న జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 50000 మంది విద్యార్థులచే అవినీతి లంచానికి ప్రతిజ్ఞ చేయించటం జరిగినది. కరీంనగర్ పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో డి.యస్.చౌహాన్ ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా వివేకనంద డిగ్రీ కళాశాల, యస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల అల్ఫోర్స్, మాస్టర్స్ యస్.వి.జె.సి. ట్రెనిటీ, భావ్య స్టెన్స్‌వింగ్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలల్లో ఆయా ప్రిన్సిపాల్స్, లోక్‌సత్తా బాధ్యులు ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కార్యదర్శి టి. రాజామౌళి ఎల్.ఎమ్.డి. కాలనీ లోని డి.ఐ.ఇ.టి. లో ప్రతిజ్ఞ చేయించి డిసెంబర్ 9 ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాల్లో లోక్‌సత్తా జిల్లా,పట్టణ,ఇతర సంస్థల బాధ్యులు ఎన్. శ్రీనివాస్, టి. రాజమౌళి ఎ. నారాయణ,యస్.డి. ముజాఫర్ ఆర్.చంద్ర ప్రభాకర్, ప్రకాశ్‌హోల్లా, డి. మురళి, దేవపుత్రనాథ్, ఆర్. రామక్రిష్ణ యస్.లక్ష్మినారాయణ కె. లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా తిమ్మాపూర్, హుస్నాబాద్, హుజూరాబాద్,కేశవపట్నం, జమ్మికుంట, రామగుండం, సిరిసిల్ల, జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల, కోడిమ్యాల, చొప్పదం, మంథీని, రామడుగు,పెగడపల్లి మండల పట్టణాలలో వివిధ గ్రామాలలో లోక్‌సత్తా బాధ్యులు బి. రాజయ్య,సుధాకర్‌రెడ్డి, అశోక్, శ్రీనివాసరెడ్డి, పి. శంకర్,చలపతిరెడ్డి, ఎమ్.వొ.ఇ. నర్సింహరెడ్డి, అనిల్,రాజేందర్, రాజేశేకర్, భానూమూర్తి, సత్యనారాయణ, లక్ష్మినారాయణ,రాజమౌళి, ప్రభాకర్,రాజేశ్‌ల ఆధ్వర్యంలో ఉపన్యాసం మరియు వ్యాసరచనా పోటీలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు.

పశ్చిమ గోదావరి

అవినీతి వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లాలో పలుచోట్ల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మరియు భారీ ప్రదర్శనలు ఏర్పాటు చేసి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించినారు. నిడదవోలు లో జరిగిన కార్యక్రమంలో లోక్‌సత్తా ఉపాధ్యక్షులు టి. కిష్ణమూర్తి రాజు, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి నిడదవోలు పట్టణ అధ్యక్షులు బలగం అప్పారావుగారు అధ్యక్షత వహించినారు. పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వరకు నిర్వహించిన "యాంటి

కరప్షన్‌వాక్''ను పట్టణ ఎస్పీ టి. సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో పోలీసులు, లోక్‌సత్తా నాయకులు విద్యార్థులు, కమీషనర్ టి.వి. భాస్కరరావులు మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిదిండి నరసింహరాజులు డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు లయోలా, పారిశ్రామిక వేత్త రొంగల రాముడు పట్టణ పౌరసమితి సభ్యులు వి.వి. సుబ్రమణ్యం, ఆర్ఐ. లక్కు నరసింహరావు, బద్దం ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి గూడెంలో జరిగిన కార్యక్రమంలో లోక్‌సత్తా ఉపాధ్యక్షులు కర్ర రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో తాడేపల్లి గూడెం పట్టణ అధ్యక్షులు / కార్యదర్శి బేతు గంగయ్యం, ఎమ్. కిరణ్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ స్థానిక బ్రహ్మానందరెడ్డి మార్కెట్ దగ్గర నుంచి ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ వరకు ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో స్థానిక విద్యార్థిని, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

గణపవరం మండలం పిప్పరలో జరిగిన రాలీలో అల్లురామకృషకణ గారు అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల పుర ప్రముఖలతో ర్యాలీ జరిపించి అవినీతికి దూరంగా వుండే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. దీనికి మండల కార్యదర్శి కాకర్ల జార్జి కోశాధికారి జి. వెంకట సత్యనారాయణ, బొంతు కరుణానిధి, వి.వి. పెద్దిరాజు, రచయిత తెన్నేటి, యల్. సన్యాసిరావు, మరియు సత్యశ్రీనివాస్ పాల్గొన్నారు.

జర్చెర్ల మండలంలో జరిగిన ర్యాలికి లోక్‌సత్తా మండల అధ్యక్షుడు అల్లాడ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విధుల గుండా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల సి.పి.ఐ. కార్యదర్శి కొల్లి వెంకట్రావులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీరవాసరం మండలంలో జరిగిన ర్యాలీకి లోక్‌సత్తా మండల అధికారులు కన్నందాసు అధ్యక్షత వహించినారు. ఈ ర్యాలిలో ఎన్.యస్.యస్. యూనిట్ యూత్ రెడ్‌క్రాస్ యూనిట్ సంయుక్తంగా కలిసి భారీ ర్యాలీ నిర్వహించినారు. స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ బి.బి.యస్. ప్రకాశరావు ర్యాలీని కళాశాల వద్దనుండి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో యస్. కన్నాందాసు లైబ్రేరియన్ ఉదయశంకర్, ఎన్.యస్.యస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డి. వెంకట్రావు యూత్ రెడ్‌క్రాస్ యూనిట్ కో-ఆర్డినేటర్ శ్రీ వి.వి. సుబ్బారావు, ఫిజికల్ డైరక్టర్ జి. శ్రీనివాసరెడ్డి, ఎన్.యస్.యస్. వాలంటీర్ల, యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్లు మరియు లోక్‌సత్తా సభ్యులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

భీమవరం లో జరిగిన ర్యాలీలో లోక్‌సత్తా జిల్లా కోశాధికారి సూర్యనారాయణ రాజు, ఎపెక్స్ మెంబరు జి. విశ్వనాధరాజు డా॥ పి.పి.ఎక్స్. వర్మ, ఎమ్.ఎ. అన్సారీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల చేత అవినీతికి దూరంగా వుంటామని ప్రతిజ్ఞ చేయించారు.

జంగారెడ్డి గూడెం లో జరిగిన ర్యాలీలో లోక్‌సత్తా క్లస్టర్ ఇన్‌చార్జి ఆర్.జె.ఎన్. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా సభ్యులు, పుర ప్రముఖులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. నిడమర్రు మండలం లో జరిగిన ర్యాలీలో లోక్‌సత్తా మండల ప్రెసిడెంట్ కన్నాజీ గాంధీ తాతయ్య గారి అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా సభ్యులు, పురప్రముఖులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏలూరు లో జరిగిన కార్యక్రమంలో లోక్‌సత్తా పట్టణ అధ్యక్షులు రావి గోపాలకృష్ణయ్య గారు అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినారు. ఈ సదస్సులో సహాయ కార్యదర్శి యస్. భరద్వాజ్, జె. నరసింహరావు టి. సత్యనారాయణ ఎ. చంద్రలత, చెన్నాదివ్య రామ్మోహన్‌రావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఏలూరు రూరల్ మండలంలో జరిగిన ర్యాలీలో లోక్‌సత్తా మండల ప్రెసిడెంట్ కాళింగి మనోహర్, పాండురంగారాలబోస్, సూర్య తదితర నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

పెదపాడు మండలం వట్లూరులో జరిగిన కార్యక్రమానికి పెదపాడు మండలం అధ్యక్షులు డి.వి. రామరాజు అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను వ్యాసరచన పోటీలు పెట్టినారు. ఈ కార్యక్రమానికి లోక్‌సత్తా సభ్యులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

**నల్గొండ జిల్లా :**

లోక్‌సత్తా ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో అవినీతి వ్యతిరేక ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలిలో లోక్‌సత్తా జిల్లా సహాయ కార్యదర్శి మేడి నర్సింహ్మ పాల్గొని మాట్లాడుతూ, దేశంలో జరుగుతున్న ప్రతి ఎన్నికల్లో అభ్యర్థులు, ఆయా పార్టీలు, విచ్చలవిడిగా చేస్తున్నా ఖర్చు అవినీతికి కారణభూతం అవుతుందని అన్నారు. పాలన సమాచార హక్కును చిత్త శుద్ధితో అమలు పర్చవలసిన అవసరం పాలకులపైన ఉందని అన్నారు. శ్రీ చైతన్య విద్యార్థిని, విద్యార్థులచే నిర్వహించిన ఈ ర్యాలి క్లాక్ టవర్‌సెంటర్ నుండి ఎన్.జి. కాలేజి, రామగిరి, వెంకటేశ్వర టాకీస్ నుండి సాగిన ర్యాలీ క్లాక్‌టవర్ సెంటర్ దగ్గర ముగిసింది. ఈ ర్యాలిలో కార్యాలయ ఇన్‌చార్జి పున్నాసత్యం, శ్రీ చైతన్య ప్రిన్స్‌పాల్ వెంకటేశ్వర్లు, కె.వి. శశిధర్ జిల్లా ఉపాధ్యక్షులు పి. మధుసూధన్‌రావు విద్యార్థిని, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

**దేవరకొండ** : - డిశంబర్ 9న స్థానిక దేవరకొండ లోక్‌సత్తా ఆధ్వర్యంలో అవినీతి వ్యతిరేక ర్యాలిని నిర్వహించారు. ఈ ర్యాలీలో లోక్‌సత్తా జిల్లా కార్యదర్శి విజయేందర్ రెడ్డి పాల్గొని ప్రతి ఒక్కరు అవినీతి పైన పోరాటం చేయవలసిన అవసరం ఉందని ముఖ్యంగా అవినీతికి మూలం తప్పు చేసిన వారికి శిక్షలు మన దేశంలో పడలేక పోవడంతో అవినీతికి అంతం లేకుండా పోయిందని అన్నారు.

**ఫిర్యాదుల పెట్టె ప్రారంభం** :- దేవరకొండలో స్థానిక బస్‌స్టాండ్‌లో దేవరకొండ సి.ఐ మరియు డిపో మేనేజర్ క్రిష్ణారావు ఫిర్యాదుల పెట్టె ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రజల వివిధ సమస్యల పరిష్కారాల కోసం ఫిర్యాదుల పెట్టెను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఇజాక్ - విజయ, ఏ జనార్థన్, కె. ప్రభాకర్, జయ్‌పాల్, దేవేందర్, తదితర్లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

**చిట్యాల** లోక్‌సత్తా చిట్యాల మండల గ్రామసంఘాల ఆధ్వర్యంలో అవినీతి వ్యతిరేక ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కె. హనుమంతు మండలాధ్యక్షులు ఎ/సి. బుచ్చిరెడ్డి డి. వెంకటేశ్వర్లు స్థానిక ప్రిన్సిపాల్స్ జి. నగేష్, జి. నారాయణ, శ్రీనివాసరెడ్డి, గణేశ్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

**కట్టంగూర్**: - కట్టంగూర్ గ్రామసంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో లోక్‌సత్తా జిల్లా సహాయకార్యదర్శి మేడి నర్సింహ్మ పాల్గొంటూ రోజురోజుకి పాలకుల్లో రాజకీయ నాయకుల్లో నైతిక విలువలు పతనం మూలంగా అవినీతి పెరిగిందని అవినీతి వ్యతిరేక సంస్థలకు స్వయం ప్రతిపత్తి, ప్రభుత్వాలు ఇవ్వవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ ర్యాలీలో కట్టంగూర్ అధ్యక్షులు చేగోని సైదులు, రత్నం శ్రీను, కార్యదర్శి పోగుల నగేష్, పాడిబేటి నర్సింహ్మ, మేడి శంకర్, విజయ్, తదితరులు మరియు విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు.

**మునుగోడు** :- అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డిశంబర్ 9న మునుగోడులో స్థానిక లోక్‌సత్తా అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీలో స్థానిక ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్న ర్యాలీ అనంతరం మునుగోడు సెంటర్లో మానవహారంగా ఏర్పాటు చేసి విద్యార్థులచే సి.హెచ్. వెంకట క్రిష్ణ, మునుగోడు మండలాధ్యక్షులు. విద్యార్థులచే "అవినీతికి దూరంగా ఉంటాం, అవినీతిని వ్యతిరేకిస్తాం" అని ప్రతిజ్ఞ చేయించారు. ఎం.పి. శ్రీధర్, శర్మ,టి. నరసింహచారి, ఏ వీరయ్య మాస్టార్, టి. యాదప్ప తదితరులు పాల్గొన్న వారిలో వున్నారు.

**మెదక్ జిల్లా :**

దుబ్బాక సమాజంలో పెరిగిపోతున్న అవినీతిని నిర్మూలించేందుకు ప్రజలందరినీ చైతన్య పర్చాల్సిన అవసరం ఎంతైన ఉందని లోక్‌సత్తా దుబ్బాక మండల శాఖ కన్వీనర్ కూర ప్రసాద్ అన్నారు. అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం దుబ్బాకలోని ఎస్.వి.వి. డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. డిగ్రీ కాలేజీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా నేతలు, నిమ్మ వెంకటరెడ్డి, ఎస్. సూర్యప్రకాష్, గుజ్జా అంజయ్య, రామస్వామి కాలేజీ నిర్వాహకులు లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా :

లోక్‌సత్తా జిల్లాశాఖ ఆధ్వర్యంలో హన్మకొండలోని వేయి స్థంబాల దేవాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు అవినీతి వ్యతిరేక ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో నగర మేయర్ ఎర్ర బెల్లి స్వర్ణ ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ అవినీతి దేశప్రగతికి ఆటంకంగా మారిందని, దీన్ని నిర్మూలిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర కార్యదర్శి పి. కోదండ రామారావు మాట్లాడుతు అవినీతి అధికంగా ఉన్న దేశాల్లో మనదేశం అగ్రస్థానంలో ఉందని, దాన్ని నిర్మూలించడానికి అందరూ కృషి చేయాలని అన్నారు. జోనల్ కో ఆర్డినేటర్ టి. ఎల్. నర్సింహరావు మాట్లాడుతూ అవినీతి అనేది సామాజిక రుగ్మత అని, దీనికి ప్రజాచైతన్యమే సరైన మందు అని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు ఎస్. జగన్నాథ స్వామి మాట్లాడుతూ అవినీతి అంటు వ్యాధిలా ప్రబలుతోందని, దీనికి చికిత్స ప్రజల వద్దనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి.సి. ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు, లోక్‌సత్తా జిల్లా అధ్యక్షులు డా॥ జి. మినేశ్వర్‌రావు, కార్యదర్శి బి. వాసుదేవరావు , హన్మకొండ, వరంగల్ పట్టణశాఖ ప్రతినిధులు జి. జగన్‌మోహన్‌రెడ్డి, జి. ప్రభాకర్‌రావు జిల్లా ఉపాధ్యాక్షులు మౌనికావ్యాస్, పి. ఆనందరావు. జిల్లా కోశాధికారి హన్మంతరెడ్డి, ఎన్. తిరుమలయ్య వరంగల్ పట్టణశాఖ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

### జఫర్ గడ్‌మండలం

లోక్‌సత్తా ఆధ్వర్యంలో అవినీతిని నిరసిస్తూ స్థానిక హైస్కూలు నుండి గాంధీసెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. మండల శాఖ కార్యదర్శి బిక్షపతి , యువకులు విద్యార్థులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. అవినీతి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ప్రతినబూనారు.

### పర్వతగిరి మండలం

లోక్‌సత్తా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక ఎస్సై సతీష్ ప్రారంభించారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎం.పి.డి.ఓ. రమాదేవి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎస్. రామారావు, ప్రధాన కార్యదర్శి సి.ఎస్.ఎన్. శర్మ,జిల్లా నాయకులు సీతారామస్వామిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నీతిగా జీవించేందుకు కృషి చేయాలన్నారు. అవినీతి సంపాదనలతో తాత్కాలిక అవసరాలు తీరినా దాని వల్ల భవిష్యత్తులో లనేక అవమానాలు ఎదుర్కొనక తప్పదన్నారు. ముఖ్యంగా అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు, నాయకులు అవినీతికి పాల్పడవద్దని అదే జరిగితే ప్రజలు నష్టపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డి.ఎ.వి. పబ్లిక్ స్కూలు, భవన్స్ డిగ్రీ కళాశాల, 30 ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొని అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

## తూర్పు గోదావరి జిల్లా

**కాకినాడ :** అవినీతి అనే చెదపురుగు స్వతంత్ర భారతదేశ మూలాల్ని తొలచివేస్తూ అభివృద్ధి పథంలోకి సాగకుండా అడ్డుపడుతూందని, అభివృద్ధి ఫలాలు సామాన్య పౌరులకు దక్కకుండా స్వార్థపరుల జేబుల్లోకి పోతున్నాయని డా॥ పి. చిరంజీవి కుమారి ఆవేదన వెలిబుచ్చారు. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేకదినం సందర్భముగా లోక్‌సత్తా నిర్వహించిన ఊరేగింపును ఉద్దేశించి, ఆమె మాట్లాడుతూ అవినీతికి దూరంగా ఎదగమని అవినీతిని ప్రతిఘటించే చైతన్యాన్ని పెంపొందించుకోమని పిలుపు నిచ్చారు.అవినీతిలో అగ్రస్థానం, అభివృద్ధిలో కడపటి స్థానాల్లో ఉన్న భారతదేశం లో, అవినీతికి వ్యతిరేకముగా లోక్‌సత్తా పోరాటం చేస్తుందని అందులో భాగంగానే ఈనాడు అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహిస్తూ ఉన్నామని లోక్‌సత్తా జిల్లా అధ్యక్షురాలు డా॥ ఆలూరి విజయ లక్ష్మి తెలియజేశారు. లోక్‌సత్తా నగర అధ్యక్షులు మునుగంటి శ్రీ రామమూర్తి సభకు అధ్యక్షత వహించి, అవినీతికి తావులేని సమాజం కోసం ఉద్యమించమని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. కార్యదర్శి వి.ఆర్.కె. పరమ హంస స్వాగతం పలికారు. లోక్‌సత్తా జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించిన రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా॥ ఎ.వి. కృష్ణంరాజు నీతివంతంగా జీవించడాన్ని నిబద్ధతతో ఆచరించాలని పిలుపునిచ్చారు.సుందరమణి గిల్డ్ ఆఫ్ సర్వీస్ హైస్కూల్

నుండి ప్రారంభమైన ఈ ర్యాలీకి ముందుగా స్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సి.హెచ్. పద్మ "నేనుగా సుపరిపాలకు కృషి చేస్తాను. అనే లోక్‌సత్తా ప్రతిజ్ఞను సమావేశములో పాల్గొన్న అందరిచేత చేయించారు.ఈ ర్యాలీలో లోక్‌సత్తా సీనియరు కార్యకర్తలు, నగర ప్రముఖులు, కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్సు, రోటరిసభ్యులు, 'సిడో' సభ్యులు, చైతన్య వనితా మండలి, సభ్యులు వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రెస్‌కు చెందిన రిపోర్టర్లు, కొన్ని వందల మంది ర్యాలీలో పాల్గొన్నారు. మెయిన్‌రోడ్ మీదుగా ఓల్డ్ టాక్సి స్టాండు వరకు సాగిన ర్యాలీ ముగింపులో లోక్‌సత్తా కృష్ణాజోన్ కో ఆర్డినేటరు డా॥ పాలడుగు చంద్రమౌళి, స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. విద్యార్థినీ విద్యార్థులతో మరల ప్రతిజ్ఞ చేయించారు.జాతీయ గీతాలాపన అనంతరము ఊరేగింపు ముగిసింది.

## అమలాపురం రూరల్

అవినీతి నిర్మూలనకు యువత నడుం బిగించాలని లోక్‌సత్తా జిల్లా కార్యదర్శి డాక్టర్ ఇ.ఆర్. సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. శుక్రవారం బండారు లంక జడ్‌పి హైస్కూల్‌లో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేకదినం సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సభకు హైస్కూల్ హెచ్‌ఎం. బిపి. వల్లభుడు అధ్యక్షత వహించగా, సర్పంచ్ పిచ్చిక ఇందిరాదేవి, ఉప్పుగంటి భాస్కరరావు మేరిగోల్డ్ కె. సత్యనారాయణ, ఎం.హరిప్రసాద్, డి. నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ

విజయవాడ నగర శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ అవినీతి వ్యతిరేక దినం సందర్భంగా నగరంలోని వివిధ విద్యా సంస్థలలో ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించబడినాయి. పున్నమ్మతోట లోని మాంటిస్సోరి మహిళా కళాశాలలో కృష్ణలంకలోని అమరజీవి పొట్టి శ్రీరాములు హైస్కూలు లోను సత్యనారాయణపురంలోని విజ్ఞాన్ విహార్ ఇంగ్లీస్ మీడియం స్కూలులోనూ, గురునానక్ కాలనీలోని సిటిజన్స్ పబ్లిక్ స్కూలు లోను విద్యార్థులతో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించటం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థులు ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులుమరియు లోక్‌సత్తా విజయవాడ నగరి కార్యదర్శి శ్రీ ఉదయ్‌సింగ్ గీతం, కోశాధికారి శ్రీ మోతుకూరి వెంకటేశ్వర్లు, కృష్ణలంక ప్రజాసంఘం అధ్యక్షులు శ్రీ బోజెడ్ల సత్యనారాయణ, విధ్యాధరపురం కార్యదర్శి శ్రీ.పి. సుబ్రహ్మణ్యం, పటమట ప్రజాసంఘం కార్యదర్శి శ్రీ గోళ్ళ హరిబాబు, సభ్యులు, సభ్యులు శ్రీ గోగినేని శ్రీధర్ శ్రీ వి.వి. శివరామకృష్ణమూర్తి తదితరలు పాల్గొని సమాజాభివృద్ధికి అడ్డుగోడగా మారిన అవినీతి అంతం చేయాల్సిన అవశ్యకతను ఉద్భోదించారు.

## మహబూబ్‌నగర్

జిల్లా 9-12-2005 రోజు అంతర్జాతీయ అవినీతి దినోత్సవం విద్యార్థుల భాగస్వామ్యంతో జిల్లా నాలుగు చరుగులా ఎంతో భావ పూర్వకంగా నిర్వహించబడింది. జిల్లా కేంద్రం మహబూబ్‌నగర్‌లో లయోలా, ఆదర్శ్, న్యూ మిషన్, న్యూజనరేషన్ జూనియర్ కాలేజీలు, ఆదర్శ డిగ్రి మరియు డి.జి. సెంటర్‌లోనూ సరస్వతీ ఉన్నత పాఠశాలలో వందలాది విద్యార్థులు పాల్గొని అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

లయోలా జూనియర్ కాలేజిలో జరిగిన కార్యక్రమానికి పుర ప్రముఖులు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు సత్తూర్ రాములుగౌడ్, జిల్లా లోక్‌సత్తా అద్యక్షుడు డా. సోమశేఖర్, జిల్లా లోక్‌సత్తా కార్యదర్శి శ్రీ బి. రాంరెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు క్రిష్ణ పాల్గొని ప్రసంగించగా లోక్‌సత్తా జిల్లా పి.ఆర్ వో .పి. ఎల్. నరసింహరావు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ జిల్లా లోక్‌సత్తా అధ్యక్షుడు డా. కే.ఎస్. సోమశేఖర్ అవినీతి అంతానికి విద్యార్థులు కలిసి రావాలన్నారు.

**జడ్చర్లలో** డిగ్రి కళాశాలలో జరిగిన కార్యక్రమం జిల్లా లోక్‌సత్తా సంయుక్త కార్యదర్శి .ఎస్.కే. పీరాన్, కార్యవర్గ సభ్యులు .కె. శంకరాచారి, యువజన ప్రతినిధి సందీప్ అవినీతి అంతానికి పంతం పట్టారు.

ఈ సందర్భంలో ప్రసంగించిన ఎస్.కే పీరాన్ నేడు దేశం ఎదుర్కొంటున్న దారిద్ర్యం, అవిద్య, నిరుద్యోగానికి అవినీతే కారణమన్నారు.

**అచ్చంపేటలో** జరిగిన కార్యక్రమానికి జిల్లా లోక్‌సత్తా సహాయ కార్యదర్శి బాణాల శ్రీనివాస్ బాలికల జూనియర్ కాలేజిలో స్థానిక విద్యార్థుల కార్యక్రమానికి మార్గదర్శకం

కావించగా స్థానిక అధికారులు, అనధికార ప్రముఖులు, న్యాయవాదులు పాల్గొని తమ సందేశాల్ని అందించగా జిల్లా లోక్‌సత్తా కార్యవర్గ సభ్యులు జె.రామలింగయ్య విద్యార్థులచే అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.

**వనపర్తి లో** జరిగిన కార్యక్రమాన్ని లోక్‌సత్తా కార్యదర్శి గంధం నాగరాజు మార్గదర్శకం కావించారు. పట్టణంలోని డిగ్రీ కళాశాల, జూనియర్ కాలేజిలు, విద్యార్థులు అవినీతి వ్యతిరేక కార్యక్రమంలో పాల్గొని అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

**ఐజ** పట్టణంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక విద్యార్థులచే అవినీతికి వ్యతిరేకంగా దాని అంతానికి స్థానిక ఎంపిడివో, ఎంఇవోలు ప్రతిజ్ఞ చేయించి తమ సందేశాన్ని ఇచ్చారు. స్థానిక లోక్‌సత్తా నాయకులు వీరేష్, హన్మంత్ తాహెర్ కూడా పాల్గొన్నారు.

**అమ్రాబాద్** హైస్కూళ్ళ లో విద్యార్థుల్ని అవినీతి అంతానికి పాటుపడేలాగా ప్రతిజ్ఞ చేయించారు. అమ్రాబాద్ లోక్‌సత్తా అధ్యక్షుడు అనిల్‌కుమార్ అవినీతి నిర్మూలనకు విద్యార్థుల పాత్ర అన్న అంశం పై వ్యాస రచన నిర్వహించారు.

**శాంతినగర్** లో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవ సందర్భంగా స్థానిక కళాశాల జూనియర్ కాలేజ్‌లు హైస్కూళ్ళ విద్యార్థులచే అవినీతి అంతానికి ప్రతిజ్ఞ చేయించారు. డా॥ మల్యాద్రి చౌదరి స్థానిక లోక్‌సత్తా అధ్యక్షులు. అంతకు ముందే పెద్ద ర్యాలి నిర్వహించారు.

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాల నిర్వహణను ప్రోత్సహించి విజయవంతం చేయడంలో జిల్లా లోక్‌సత్తా అధ్యక్షుడు డా॥కే.ఎస్. సోమశేఖర్, కార్యదర్శి బి. రాంరెడ్డి పాత్ర ఎంతో ప్రధానమైంది.

### రంగారెడ్డి జిల్లా

**మల్కాజ్‌గిరి :** అన్ని రంగాల్లో అవినీతి వేళ్లూనుకోవడం వల్లే పలు అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, దీనిని అరకట్టల్సిన అవసరం ఉందని లోక్‌సత్తా నాయకులు పేర్కొన్నారు. లోక్‌సత్తా మల్కాజ్‌గిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అవినీతి అంతానికి మల్కాజిగిరిలోని పాఠశాల,కళాశాలల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎస్. రామారావు, ప్రధాన కార్యదర్శి సి.ఎస్.ఎన్. శర్మ,జిల్లా నాయకులు సీతారామస్వామిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నీతిగా జీవించేందుకు కృషి చేయాలన్నారు. అవినీతి సంపాదనలతో తాత్కాలిక అవసరాలు తీరినా దాని వల్ల భవిష్యత్తులో లనేక అవమానాలు ఎదుర్కొనక తప్పదన్నారు. ముఖ్యంగా అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు, నాయకులు అవినీతికి పాల్పడవద్దని అదే జరిగితే ప్రజలు నష్టపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డి.ఎ.వి. పబ్లిక్ స్కూలు, భవన్స్ డిగ్రీ కళాశాల, 30 ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొని అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

**కుత్బుల్లాపూర్ :** అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని లోక్‌సత్తా కుత్బుల్లాపూర్ పట్టణ కమిటీ అధ్వర్యంలో స్థానికంగా సత్‌జ్ఞాన్ హైస్కూల్, యూనిక్ హైస్కూల్, శ్రీ విద్యానికేతన్ హైస్కూల్ సాయినాథ్ డిగ్రీ కళాశాలల బోధన్ సిబ్బంది, విద్యార్థిని , విద్యార్థులచే అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి చివరగా జగద్గిరి గుట్టలోని మగుంనగర్‌నందలి నాగార్జున హైస్కూల్‌లో పట్టణ కమిటీ అధ్యక్షుడు బాల్‌నర్సయ్య అధ్యక్షతన స్థానిక ప్రజలతో సదస్సు నిర్వహించింది. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీ.ఎన్. రవీందర్ ముఖ్య అతిధిగా పాల్గొని నేటి యువతే రేపటి సమాజ నిర్మాతలనీ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ పాటిస్తూ అవినీతికి దూరంగా ఉండాలని అవినీతి రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. గౌరవ అతిధిగా పాల్గొన్న డా॥ శ్రీ తిరునగరిగారు దేశంలో, రాష్ట్రంలో లోక్‌సత్తా చేస్తున్నా కృషిని అభినందిస్తూ, చిన్నతనం నుండే మంచిని అలవరుచుకోవాలని త్యాగబుద్ధి అలవాటు కావాలంటే మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్‌లాంటి గొప్ప దేశభక్తుల జీవిత చరిత్రలు చదవాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కిషన్‌రావు మాట్లాడుతూ మీరు మీ స్వంత పనులపై ఏ ఆఫీసుకు వెళ్ళినా లంచం అడిగితే ఇవ్వకూడదన్నారు. ఈ సదస్సులో లోక్‌సత్తా యువ కార్యదర్శి శ్రీనివాసాచారి లోక్‌సత్తా బాధ్యులు అల్లాబకాష్, రాంకోటయ్య, రాజేశంగౌడ్, రవీందర్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

### నిజామాబాద్‌జిల్లా

**కామారెడ్డి :** అవినీతి అంతానికి విద్యార్థినీ విద్యార్థులు

తమ వంతు కృషి చేయాలని లోక్‌సత్తా ప్రతినిధులు కోరారు. శుక్రవారం అంతర్జాతీయ అవినీతి దినోత్సవం సందర్భంగా డివిజన్ కేంద్రమైన కామారెడ్డి పట్టణంలోని ఇరవై ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులతో అవినీతిని అంతం చేయాలని లోక్‌సత్తా ప్రతినిధులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డివిజన్ కేంద్రంలోనే కాకుండా భిక్కనూరు, తాడ్వాయి, లింగంపేట్, మాచారెడ్డి మండలాల్లో సైతం కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించినట్లు వివరించారు. లోక్‌సత్తా జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంగోపాల్‌రావు మాట్లాడుతూ, అవినీతి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు నడుం బిగించాలన్నారు. ప్రజలకు సేవలందించేందుకు, మౌళిక వసతులు కల్పించేదుకు ప్రభుత్వాలు ప్రతీ రోజు 2100 కోట్ల రూపాలయులు వెచ్చిస్తున్నట్లు లెక్కలు చూపిస్తున్నాయన్నారు. కానీ అవినీతి మూలంగా సౌకర్యాలు ప్రజలకు అందడం లేదని ఆయన పేర్కొన్నారు. అనంతరం పౌరసమితి అధ్యక్షులు, న్యాయవాది ఎం. వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ, నాయకులు, అధికారుల అవినీతికి ప్రజలు మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కామారెడ్డి డివిజన్ లోక్‌సత్తా ప్రధాన కార్యదర్శి శర్బని రాజేశం మాట్లాడుతూ, వేలకోట్ల రూపాయలు ప్రభుత్వాలు ఖర్చుపెడుతున్నట్లు చూపిస్తున్నా దేశంలో రికార్డుల ప్రకారం 9 కోట్ల నిరుద్యోగులు, 35 కోట్ల నిరక్షరాస్యులు, 70 కోట్ల మందికి మరుగుదొడ్ల వసతి లేదని ఈ సందర్భంగా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయకపోవడమే దీనికి నిదర్శనమన్నారు. లోక్‌సత్తా అధ్యక్షులు అవునూరి వెంకట రామారావ్ మాట్లాడతూ, ఏ పథకం చూసినా, ఏ ప్రభుత్వ కార్యాలయం చూసినా, అవినీతికి మారుపేరుగా నిలుస్తున్నాయన్నారు. దేశం స్వచ్ఛతకు 27 మార్కులు, అవినీతికి మాత్రం 73 మార్కులు లభించాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘం సమాఖ్య ఉపాధ్యక్షులు, లోక్‌సత్తా ప్రతినిధి గజ్జెల భిక్షపతి, ఆర్‌డిఓ కార్యాలయం ఎఓ. భూమయ్య, వివిధ మండలాలకు చెందిన ప్రతినిధులు నూతికాడి శంకర్, ఎం. వెంకటేశ్వర్‌రెడ్డి, వైద్య లక్ష్మణ్‌రావ్, న్యాయవాది శ్రీధర్, నంద రమేశ్, గడీల మోహన్‌రావ్, డివిజన్ కోశాధికారి పెద్దబోయిన చిన్న లింబాద్రి, శివరాత్రి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

### ఇంకొల్లు

అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని రేషను షాపులలో జరిగే అవినీతిని ఎదుర్కొనేందుకు రేషనురేట్లు, రేషను వివరాలు యివ్వవలసిన తేదీలు వగైరాలతో కరపత్రం వేసి డిశంబరు 2వ తేది నుండి 8వ తేదీ వరకు గ్రామాలలో పర్యటించి ప్రజలను చైతన్యపరచుట జరిగింది.